# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి: కలెక్టర్

**గద్వాలటౌన్,జూలై 23,ప్రభాతవార్త:** ప్రభుత్వఆసుపత్రుల్లో ప్రసవాలసంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి, తగిన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో సహజ ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్, చెక్ అప్ వంద శాతం జరిగేలా చూడాలని అన్నారు.అవసరమైన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు.ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, వర్షకాలంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్తపరీక్షలు,మూత్ర పరీక్షలు,ఇతర పరీక్షలను వేగంగా పూర్తి చేసి తక్షణ రోగనిర్ణయం చేయాలని అన్నారు.గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు చేస్తున్న యోగా కేంద్రం భవన నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, డాక్టర్ స్వరూప రాణి, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు చేస్తున్న కలెక్టర్ సంతోష్

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## నిండుకుండలా శ్రీశైలం డ్యాం

- రెండు గేట్ల ద్వారా సాగర్‌కు నీటి విడుదల



శ్రీశైల నుంచి విడుదలవుతున్న వరద

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా డ్యాం జలకళను సంతరించుకున్నది. దీంతో రెండోసారి ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 39,746 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 36,975 క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాం నుంచి 76,739క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి. రెండు గేట్లు 10అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 883.70అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 208.2841 టీఎంసీలకు చేరింది. పవర్‌హౌజ్‌కు 66,827 క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

### జూరాల 4గేట్ల ద్వారా నీటి విడుదల

జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతున్నది. జలాశయానికి 67,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 5.681టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 36,706 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 28,792క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1250 క్యూసెక్కులు, కుడి కాలువకు 645 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 69,221క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## రైతులకు ఎరువులను అందుబాటులో వుంచాలి



కార్యాలయంలో ఎరువులను తనిఖీ చేస్తున్న కలెక్టర్

**గద్వాల టౌన్, జూలై 23, ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన లక్ష్యమని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు,యూరియా,ఎరువులు ఇబ్బంది కలగకుండా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గోదాంలోని స్టాక్ పరిశీలించి నిల్వల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యతలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.కలెక్టర్ ఈపాస్ యంత్రములో నమోదు ప్రక్రియను పరిశీలించి వివరాలు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రతి రైతు దగ్గర నుండి - మిగతా4లో..

## ఇందిరమ్మ రాజ్యంలో

# మహిళలకు పెద్దపీట



కొత్త రేషన్‌కార్డులు అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

- రేషన్ కార్డు పేదవాని ఆత్మగౌరవం
- ప్రజా ప్రభుత్వంలో 42 శాతం రిజర్వేషన్ అమలు
- కౌకుంట్ల మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
- సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం
- మరో ఐదేళ్లు ఎమ్మెల్యేగా నేనే ఉంటా
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

**దేవరకద్ర, జూలై 23 ప్రభాతవార్త:** రేషన్ కార్డు ప్రతి పేదవాని ఆత్మగౌరవమని రాష్ట్ర పశుసంవర్థక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం కౌకుంట్ల మండల కేంద్రంలో మూడు కోట్లతో మంజూరైన, 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ, గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం, ఇస్రంపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ నిర్మాణ కార్యక్రమాలలో శంకుస్థాపనలు క్రీడల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి,దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డిలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కౌకుంట్ల మండలంలో వెటర్నరీ దవాఖానా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.పేదలు సన్న బియ్యం అన్నం తింటుంటే బిఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని దుయ్యబట్టారు. 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు,సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం,పండించిన పంటకు గిట్టుబాటు ధర రైతుభరోసా,సన్నాలకు 500బోనస్‌తో మహిళలు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ తో పాటు మహిళల సాధికారతకు సోలార్ విద్యుత్ తయారీ, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్టీసీ బస్సుల కొనుగోలు విద్యార్థులకు యూని ఫామ్ అందజేసే బాధ్యతలను మహిళలకు ఇచ్చినట్లు వివరించారు. ఇప్పటికే 60000 ఉద్యోగ నియామకాలు చేపట్టిన ప్రభుత్వం త్వరలో లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామన్నారు. కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలేశ్వరం అయిందని, విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల ప్రాజెక్టులు చెక్కు చెదరలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన, జనగణన చేసి కేంద్రం మెడలు వంచిన ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రజా పాలన సాగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వరుసగా రెండుసార్లు అధికారం చేపట్టాయని, వచ్చే ప్రభుత్వం సైతం కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కౌకుంట్ల మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచిందన్నారు. కౌకుంట్ల మండలంలో వచ్చే సంవత్సరంలోపు 30 పడకల ఆసుపత్రి కట్టి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చింది. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటికి ఐదు లక్షలు ఇస్తూ ఇండ్లను మంజూరు చేసి పేద ప్రజలకు ఆదుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గ్రామాలలో వివిధ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో సన్నబియ్యం నూతన రేషన్ కార్డుల పథకం సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందని దేవరకద్ర ఎమ్మెల్యే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించింది, కూలింది, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. నేడు ప్రాజెక్టులు నిరుపయోగంగా మారాయని అన్నారు. అయినా గత సంవత్సరం రెండు పంటలకు రాష్ట్రంలో 281 లక్షల టన్నుల ధాన్యం పండించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ స్థానంలో నిలిచామన్నారు. రానున్న రోజులో చెరువులు కుంటలు మరమ్మతులు చేస్తామన్నారు. వ్యవసాయం దండగా కాదు, పండుగ చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ - మిగతా4లో..

## క్రిటికల్ కేర్ సెంటర్ పనులను పూర్తి చేయాలి

- జిల్లా ఆసుపత్రిలో 50 పడకల అత్యాధునిక చికిత్సా కేంద్రం
- అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు
- జిల్లా కేంద్రంలో త్వరలోక్రిటికల్ కేర్ సెంటర్
- నాగర్‌కర్నూల్ జిల్లా బాదావత్ సంతోష్



క్రిటికల్ కేర్ సెంటర్ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూలై23 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ మెడికల్ కాలేజీ ఆవరణలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం సందర్శించి నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను అత్యంత వేగవంతంగా చేపట్టి అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆయుష్మాన్భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ మిషన్లో భాగంగా నాగర్‌కర్నూలు జిల్లాకు మంజూరైన క్రిటికల్ కేర్ సెంటర్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో చికిత్సలు అందించేందుకు అణువుగా 50 పడకలను ఏర్పాటు చేయనున్నట్లు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వనరులతో జిల్లా కేంద్రంలో ఏర్పాటు కానున్నట్లు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన క్రిటికల్ కేర్ సెంటర్‌ను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులతో పాటు పరికరాల ఏర్పాట్లు మౌలిక వసతుల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తేనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ప్రధానఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డాక్టర్ రోహిత్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూలై 23 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొన సాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ ఏడాది చివరి వరకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రివైజ్డ్ ప్రతిపాదనలు ఉంటే పంపించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ శరత్ చంద్రారెడ్డి, ఏఈ అభిలాష్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# రైతులకు యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- భూభారతి దరఖాస్తుల పరిశీలనలో అలసత్వం వద్దు రెవెన్యూ అధికారులకు సూచన
- పదవ తరగతి విద్యార్థులకు లెక్కలు బోధించిన కలెక్టర్



యూరియా స్టాక్ పాయింట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

**వీపనగండ్ల, జూలై 23, ప్రభాతవార్త;** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకుండా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వీపనగండ్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకుండా వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోపు మెజారిటీ దరఖాస్తులను పూర్తి చేసే విధంగా పనిచేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పెండింగ్ మ్యూటేషన్, సక్సేషన్ వంటి తదితర దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. కావాల్సిన మందులను ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్ స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్య సేవలను పరిశీలించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పదోతరగతి విద్యార్థులతో గణిత విషయంపై సంభాషించారు. పలు గణిత ప్రశ్నలను సంధించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. గణితంలో మెలకువలను నేర్చుకొని సమస్యలను సాధించడం ద్వారా పట్టు పెంచుకోగలమని సూచించారు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవకేంద్రం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్. ప్రతి ఎరువుల దుకాణం ముందు కచ్చితంగా ఎరువులనిల్వకు సంబంధించిన బోర్డు పెట్టాలని ఆదేశించారు.ఏదైనా దుకాణం ముందు బోర్డుపెట్టని పక్షంలో చర్యలుతీసుకోవడం జరుగుతుందని, ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.యూరియాబస్తాలు ఎన్ని ఉన్నాయనే విషయాన్ని కూడా రైతులకు స్పష్టంగా తెలియజేసేలా సమాచారాన్ని డిస్ప్లే చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## రాజుల సొమ్ము... రాళ్ల పాలు అనే శీర్షికకు స్పందన...

## అవినీతికి కేరాఫ్...

# కోనేటిపూర్

- రికార్డుల జాడే లేదు...
- ఎవరికి వారే యమునా తీరు..
- గ్రామ సభకు హాజరుకాని కార్యదర్శి
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం : ఎంపీఓ రమేష్



గ్రామ సభ నిర్వహిస్తున్న ఎంపీఓ రమేష్

**వంగూరు,జూలై 23 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ విధివిధానాల పై పంచాయతీ కార్యదర్శులు విధిగా, బాధ్యతగా ప్రతి పనికి నివేధిక ను తయారుచేసి భద్రపరచాల్సి ఉంటుంది. కానీ తన విధివిధానాల ను మరిచిపోయి గ్రామ పంచాయతీలో పనులు నిర్వహించకుండానే బినామిల పేరుతో బిల్లులు డ్రా చేసి గ్రామ పంచాయతీ నిధులు కాజేస్తున్న వైనం చోటు చేసుకుంది. గ్రామ పంచాయతీలో పనులు చేసి రికార్డులు తయారు చేసి సదరు అధికారికి పంపి డబ్బులు డ్రా చేసే తరుణంలో... గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ఎలాంటి పనులు చేపట్టకుండా, రికార్డులు లేకుండా డబ్బులు డ్రా చేయడం శోచనీయంగా మారింది. గ్రామపంచాయతీలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కలను పెంచేందుకు నర్సరీల ఏర్పాటు, వాటిని సంరక్షించి, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా డ్రా చేసి కూలీలకు అందించాల్సి ఉంటుంది. కానీ అధికారుల అలసత్వమో... ఈజీఎస్‌లో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బంది చేతివాటమో కానీ ఎలాంటి రికార్డు లేకుండా బిల్లులు డ్రా చేసి ప్రభుత్వ నిధులను పక్కదారి మళ్లించిన ఘటన వంగూరు మండలం కోనేటిపూర్ గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. ఈ విషయంపై ప్రభాతవార్త

**రాజుల సొమ్ము...**

రాళ్ల పాలు అనే శీర్షికను ప్రచురించడంతో బుధవారం గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఆరోపణలపై వంగూరు మండల ఎంపీఓ రమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు గతంలో కోనేటిపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గతంలో విధులు నిర్వహించిన తిరుపతయ్య, లింగమయ్యలు గ్రామసభకు హాజరు కాకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాల నిమిత్తం రూ.8 వేలకు సంబంధించి చెక్కును అందించగా మల్టీపర్పస్‌లో పనిచేస్తున్న కరోబార్ తన పేరుతో రూ.80 వేలకు మార్చి డ్రా చేశారనే ఆరోపణను గ్రామ సభలో చర్చించగా ఓ రికార్డులో గత పంచాయతీ కార్యదర్శి రూ.8 వేలకే చెక్కు ఇచ్చినట్లు ఎంపీఓ రమేష్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈజీఎస్ పథకంలో మంజూరైన రూ.1.80 లక్షలు జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తోట వెంకటయ్యపై రూ.1లక్ష డ్రా చేయగా,వంగూరు - మిగతా4లో..

# పనులు వేగవంతం చేయాలి

**వెజ్,నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యెన్నం**

**విద్యానిధికి మున్సిపల్ కాంట్రాక్టర్ల భారీ విరాళం**



మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జూలై23 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కురావాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదే శించారు. కూరగాయల మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డిని నిర్మాణపు పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ప్రజలకు వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి సంజీవరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, రాషెద్ ఖాన్, ఖాజా పాషా, ప్రశాంత్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యా నిధికి మున్సిపల్ కాంట్రాక్టర్లు భారీ విరాళాలు...**

పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మహబూబ్ నగర్‌కు చెందిన 40 మంది మున్సిపల్ కాంట్రాక్టర్లు కలెక్టర్ విజయేందిర బోయికి వారి క్యాంపు కార్యాలయంలో కలిసి 8లక్షల రూపాయల చెక్కు ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేం దుకు మున్సిపల్ కాంట్రాక్టర్లు ముందుకు - మిగతా4లో..



**యువకుడి ప్రాణాలు తీసిన ఆన్‌లైన్ గేమ్స్** 4



# మత్తుకు చిత్తవుతున్న యువత

- గుట్కా,పాన్‌మసాలా,గంజాయి బారినపడుతున్న టీనేజర్స్
- భూత్పూర్‌లో జోరుగా మత్తుపదార్థాల విక్రయాలు?

**భూత్పూర్,జూలై 23,ప్రభాతవార్త :** సావాసాల దోశం,అందుబాటులో మత్తుపదార్థాలు టీనేజర్స్, యువతను మత్తుకు బానిసల్ని చేస్తున్నాయి.నిషేధిత గుట్కాలు,పాన్‌మసాలాలు,గంజాయి,నశ్యాలు విచ్చలవిడిగా లభిస్తుండడంతో చదువులో ధ్యాస ఉంచాల్సిన యువకులు,టీనేజర్స్ వీటిపై దృష్టిని సారిస్తుండడంతో యువత పెడతోవ పడుతున్నారు.దీంతో వీరి చదువులు ఆటకెక్కుతున్నాయి. భూత్పూర్ మండలం,పట్టణ కేంద్రాలలో వీటి అమ్మకాలు జోరుగా సాగుతుండడంలో మాధ్యమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు మత్తుకు బానిసలౌతున్నారని పలువురు పేర్కొంటున్నారు.ఇటీవల మత్తుకు వినూత్న పద్దతిలో టైర్,ట్యూబ్ పంక్షర్‌లో ఉపయోగపడే సొల్యూషన్‌ను సైకిల్, ట్యూబ్ విక్రయదుకాణాలలో కొనితెచ్చుకుని సొల్యూషన్‌ను గుడ్డలో వేసి దాన్ని పీల్చుతూ పైశాచికానందం పొందుతూ మత్తుకు బానిసలౌతున్నారని తెలిసింది.రు.10,20లకు లభించే ఈ సొల్యూషన్ వీటి వినియోగం అధికమవుతుండడంతో ఇది ప్రస్తుతం రు.60,80లకు దొరుకుతున్నట్లు తెలుస్తోంది.భూత్పూర్ పట్టణంలోని కొన్ని కూడళ్లలో టీనేజర్స్ ఇద్దరు,ముగ్గురికి మించి కూడి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు.ముఖ్యంగా భూత్పూర్ పట్టణంలోని కొన్ని వార్డులలో ఈ తంతు నిత్యం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.కొందరు పాన్‌మసాలాలు,గుట్కాలకు బానిసలౌతుంటే మరికొందరు గుట్టుచప్పుడు కాకుండా పంక్షర్ వేసే సొల్యూషన్ ట్యూబ్‌లను తెచ్చుకుని పీల్చుతూ మత్తుకు బానిసవుతున్నారు.భూత్పూర్‌లోని పాన్‌షాపులు,బడ్డీకొట్లు, దుకాణాలలో వీటి విక్రయాలు విచ్చలవిడిగా,యధేచ్ఛగా,జోరుగా సాగుతున్నట్లు తెలిసింది.సంబంధిత విజిలెన్స్,పోలీస్ అధికారులు గట్టి నిఘా ఉంచితే తప్పా,ఇలాంటి నిషేధిత వస్తువుల అమ్మకాలు జరగవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆ దిశగా అధికారులు అడుగులేసి పెడదారి పడుతున్న యువత,టీనేజర్స్‌పై తగిన చర్యలు తీసుకుని వారు సక్రమదారిలో వెళ్లేందుకు సహకరించాలని విద్యార్థుల తల్లితండ్రులు,మేధావులు కోరుతున్నారు.

# సింగల్ విండో సొసైటీని సందర్శించిన జిల్లా కలెక్టర్



**మల్దకల్ జూలై 23, ప్రభాతవార్త:** బుధవారం మల్దకల్ సింగల్ విండో సొసైటీ ని కలెక్టర్ బి ఎం .సంతోష్ గారు సందర్శించడం జరిగింది. యూరియా సప్లై గురించి రైతులకు ఎన్ని బస్తాలు ఇస్తున్నారు. ఎలా ఇస్తున్నారు ఈపాస్ ద్వారానే కచ్చితంగా ఎంట్రీ చేసి ఇవ్వాలని కలెక్టర్ గారు చూచించడం జరిగింది. అలాగే ఎం.ఆర్.పి.రెట్లకే అమ్మాలని చెప్పడం జరిగింది.డిఏఓ సక్రియనాయక్ ,ఎడిఎ సంగీత లక్ష్మి ని రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అందుబాటులో ఉంచాలని చెప్పడం జరిగినది. చైర్మన్ శ్రీ. తిమ్మారెడ్డి తో, డి సి ఓ జి. శ్రీనివాసులు తో సంఘం యొక్క వివరాలను అడగటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రైతులకు యూరియా ,ఇతర కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకుండా చూడాలని చూచించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎంఏఓ రాజశేఖర్ గారు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహేష్ గారు, ఏ ఈ ఓ కిషోర్,రాహుల్, సంఘ సెక్రటరీ, సిబ్బంది మరియు రైతులు పాల్గొనటం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో సప్తాహ భజనలు

**మల్దకల్, జూలై 23,ప్రభాతవార్త;** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతి సప్తహ భజన కార్యక్రమం ఐదవ రోజు బుధవారంవారం కొనసాగుతున్నది. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరిశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి,ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మల్దకల్ భజన మండలి,భక్తాదులు,భక్తి పాటలతో భజన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,అర్చకులు,వాల్మీకి పూజారులు ,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు మల్దకల్ తిమ్మన్న కుమారుడు గిరీష్ కోడలు నిత్య వారి భార్య లక్ష్మి హరిహర దావనగెర జిల్లా కర్ణాటక ఆధ్వర్యంలో 5వ రోజు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,మంగలి మల్దకల్, మంగలి సవరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేడు చౌడేశ్వరి మాత ఉత్సవాలు

**ఆత్మకూర్‌జూలై 23, ప్రభాతవార్త;**ఆత్మకూరు మండలంలోని తిప్పడంపల్లి గ్రామంలో నిర్మించినటువంటి చౌడేశ్వరి దేవాలయంలో నిర్వహించనున్న చౌడేశ్వరి మాత ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకా వాలని ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు శీల బాలరాం విలేకరులకు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నటువంటి చౌడేశ్వరి మాత జయంతి ఉత్సవాలను గురువారం రోజు అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారి జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే ఉదయభాను గంటలకు కృష్ణ గాడి జలాల ద్వారా అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. అనంతరం వేదమంత్రో చరణాల మధ్య అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు సమర్పించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులతో ,పాటుగా పలువురు ప్రముఖులు హాజరవుతున్నారని కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



వెల్టూర్‌లో పాఠశాలల ఉపాధ్యాయులకు
వినతి పత్రం అందజేస్తున్న యువకులు

**ఉప్పునుంతల, జూలై 23 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,పెండింగ్‌లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చారు.మండలంలోని వెల్టూరు హైస్కూలు, యుపిఎస్ పాఠశాలను బందు చేయించారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనీ, వెంటనే నియంత్రణ చేయాలని, నాణ్యమైన భోజన వసతి కల్పించాలని మధ్యాహ్న భోజనం కళాశాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అదే భవనాలలో ఉన్న గురుకుల పాఠశాలకు ప్రభుత్వం వెంటనే భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు బంద్కు పిలుపునివ్వడంతో ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయడం జరిగిందని బంద్‌కు సహకరించిన ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బుధవారం విద్యాసంస్థలకు బందు చేయడానికి గల కారణాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.అనంతరం పలుడిమాండ్లతో కూడినవినతిపత్రాన్ని హైస్కూల్, యుపిఎస్‌పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో గుద్దటి బాలరాజు, రాముయాదవ్,వంగప్రదీప్‌రెడ్డి,ఎం.డిసమ్మర్,సయ్యద్, అనిల్, రాకేష్, జగన్ తదితరులు ఉన్నారు.

# పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన ఉపాధ్యాయ సంఘాల నేతలు**

**కోయిల్‌కొండ,జూలై 23 ప్రభాతవార్త:**ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యారంగంలో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ రాజా గణేష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయ పోరాట సంఘం కమిటీ నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల తహసీల్దార్ రాజా గణేష్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో టిపి టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాములు, మొగులయ్య, అఖిల్, అహమద్, మార్చందర్ జిల్లా ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొన్నారు.

# పోలీసుల సహకారంతో రోడ్డు పనులకు మరమ్మత్తు



పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు
పనులను మరమ్మత్తు చేయిస్తున్న సిఐ శివకుమార్

**ఆత్మకూర్ జూలై 23, ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయం ముందు భాగంలో అధ్వానంగా మారినటువంటి ప్రధాన రహదారిపై ఆత్మకూర్ సిఐ శివకుమార్ ఎస్సై నరేంద్ర సహకారంతో రోడ్డు పనులకు మరమ్మత్తులు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధిలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు అధ్వానంగా మారిన రోడ్డుపై గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్రెక్కట్లకు గురవుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పలుమార్లు పట్టణ ప్రజలు ఆత్మకూరు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఎట్టకేలకు సీఐ శివకుమార్ స్పందించి రోడ్డు పనులు నిర్మాణాలకు మనం మత్తులు నిర్వహించడం పట్ల పలువురు పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్

# పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

**సిద్ధంగా ఉన్న డైనింగ్ హాల్‌ను వెంటనే**
**వినియోగంలోకి తీసుకురావాలి**
**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



అయ్యవారిపల్లి స్కూల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**పెబ్బేరు, జూలై 23 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూలును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ ఏడాదికి వచ్చే ఏడాదికి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరగాలే కానీ తగ్గకూడదని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ ద్వారా కంప్యూటర్ ఆధారిత విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఏర్పాటు చేసిన తరగతి గదిని సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు. ఇంటర్నెట్, కంప్యూటర్లు సరిపడినన్ని ఏర్పాటు చేసి ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ పలు ప్రశ్నలు సంధించి వారిలో గణిత సామర్థ్యాలను తెలుసుకున్నారు. గణితశాస్త్రంలో మెలుకువలు నేర్చుకొని పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పలు గణిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహూకరించారు. పాఠశాల ప్రాంగణంలో మన ఊరు మనబడి కింద నిర్మాణానికి నోచుకుని సిద్ధంగా ఉన్న డైనింగ్ హాల్ ను వెంటనే ఓపెన్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఎంఈఓ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ తహసిల్దార్ మురళి గౌడ్, ఎంఈఓ జయరాములు, మహానంది, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుంది

**ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాలలో కార్యకర్తల సన్నాహక సమావేశం**

**ఇటిక్యాల, జూలై 23 ప్రభాతవార్త :** వచ్చే నెలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిచి సత్తా చాటుతుందని ఎంపీ డీకే అరుణ సహకారంతో జిల్లాలో బిజెపి పార్టీ ఎన్నికల్లో గెలిచి మెజార్టీ స్థానాలను దక్కించుకుంటుందని జిల్లా ఉపాధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి మధుసూదన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, ఎన్నికల ఇంచార్జి కిషోర్ కుమార్ కార్యకర్తలకు వివరించారు. బుధవారం బిజెపి పార్టీ పిలుపుమేరకు ఇటిక్యాల మండలంలోని ఉదండాపురం గ్రామంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి నివాసంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్చార్జీలు మధుసూదన్ గౌడ్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో 11 సంవత్సరాల పాటు భారత్ అభివృద్ధిలో ముందుకు పోతుందని నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు, స్వచ్ఛభారత్ కింద 31 లక్షల మందికి మరుగుదొడ్ల నిర్మాణం, అలాగే ఏడాదికి 6వేల చొప్పున రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి పంపిణీ, జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణాలు అదేవిధంగా తెలంగాణలో గ్రామాల అభివృద్ధిలో కూడా 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు. గ్రామపంచాయతీలు నిర్మాణాలు, స్మశాన వాటికలు, ఉజ్వల యోజన కింద గ్యాస్ పంపిణీ.



బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాయకులు

వంటివి ఎన్నో కేంద్ర ప్రభుత్వం నిధులు భారత ప్రభుత్వం తెలంగాణలో కేటాయించడం జరిగిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రపంచంలో భారతదేశం శక్తివంతమైన దేశంగా తయారవుతుందని కార్యకర్తలు ప్రధాని మోడి చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలుగా గెలిచేలా కార్యకర్తలు పనిచేయాలని ప్రజలకు కూడా బిజెపి పార్టీ చేస్తున్న పనులను వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు కిషోర్, నాగముని, గజేంద్ర, మహేందర్, వీరన్న, మునిందర్ రెడ్డి, పరమేష్, రవి, మహేష్. శివరాంరెడ్డి, పరశురాం, మహేష్. విజయ్, జనార్దన్ రెడ్డి, హరి బిసన్న, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 23 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం, ఎంపీడీవోలను అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు వన మహోత్సవం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సీజనల్ వ్యాధులు, అంశాలపై అదనపు కలెక్టర్ బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎంపీడీఓలు, ఎంపీవోలు, మండల వైద్యాధికారులు, గృహనిర్మాణ శాఖ ఈఈలు, మిషన్ భగీరథ ఈఈలతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగాపై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల విషయంలో అలసత్వ వైఖరితో వ్యవహరిస్తున్న ఎంపీడీఓలపై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనుల అంశాలపై రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎంపీడీఓలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి సాధించేలా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ప్రతి నిర్మాణ పని వివరాలను పక్కగా స్వీకరించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ, నిర్లక్ష్యం వహిస్తే ఎంపీడీఓలపై సైతం చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ తరహా వైఖరిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం



మాట్లాడుతున్న జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం

చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను రెండు రోజుల్లోగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్‌లో ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో విష జ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుకు అవసరమైన మందులతో తగిన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆయా సంబంధించిన శాఖల అధికారులు మాట్లాడి నిర్వహించిన కార్యక్రమాలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ సంగప్ప, డిపిఓ శ్రీరాములు, మిషన్ భగీరథ ఈఈలు విజయశ్రీ, సుధాకర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ తహసిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడీషనల్ కలెక్టర్

**భూత్పూర్,జూలై 23,ప్రభాతవార్త :** భూత్పూర్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన,రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల వివరాలను,రికార్డులను అడీషనల్‌కలెక్టర్ పరిశీలించి,సదస్సులఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని తహసిల్దార్ కిషన్‌నాయక్‌ను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఫిర్యాదుల్ని,భూభారతిలో రైతులను నుంచి అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అప్‌డేట్ చేయాలని సూచించారు.రెవెన్యూ సదస్సు ఫైల్స్ పురోగతిని అడిగి తెల్సుకున్నారు.రెవెన్యూ,భూభారతి సదస్సుల ఫైల్స్‌కు సంబంధించి దరఖాస్తుల్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కూడా అడీషన్ కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి ఎమ్మార్వో సూచించారు.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

**బిజినేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:** అల్లిపూర్, గంగారం గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో కథలప్ప తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పాత ఇంటి స్థలాల బేస్‌మెంట్ ఆన్లైన్ యాప్‌లో అప్‌లోడ్ చేసినందుకు అల్లిపూర్ పంచాయతీ కార్యదర్శి రజిని, గంగారం కార్యదర్శి నరేందర్ రెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు.

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**భూత్పూర్,జూలై 23,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ భూత్పూర్ మండల కార్యకర్తల సమావేశం ఈ నెల 24న ఉదయం 10గంటలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాయమైన భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో ఉంటుందని పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దశానిర్దేశం చేస్తారని,భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల నాయకులు,కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

## పేదల హక్కుల కోసం
## పోరాడేది కమ్యూనిస్టులే: సిపిఐ

**వీపనగండ్ల,జూలై 23, ప్రభాతవార్త;** కష్టజీవుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే నని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్మిక సభ్యుడు వంక గోపాల్ అన్నారు. ఆత్మకూర్ పట్టణంలో జరిగే సిపిఐ మూడవ జిల్లా మహాసభకు బొల్లారం నుంచి కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్రలో కార్మికులు కర్షకులు వివిధ వర్గాల కోసం ఎన్నో చట్టాలను సాధించిందన్నారు. పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఐ ఎర్రజెండా కింద ప్రజలు ఏకమై హక్కుల కోసం ఉద్యమించాలన్నారు.మండలకార్యదర్శి ఎం కురుమయ్య, చల్మారెడ్డి, వేమన్న, కృష్ణయ్య, శివకుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

**ఉప్పునుంతల, జూలై 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం తహసీల్దార్ ప్రమీలకు అందజేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల నాగరాజు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, మండల విద్యాధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అద్దె భవనంలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ప్రమీలకు అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు చింతల నాగరాజు, మాగాణి ప్రశాంత్ విద్యార్థులు ఉన్నారు.

## ప్రభుత్వం విద్యారంగ
## సమస్యలను పరిష్కరించాలి

**వెల్దండ, జూలై 23 ప్రభాతవార్త:**పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయడంతో పాటు విద్యరంగ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బంద్ చేపట్టారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ విద్యార్థుల పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ప్రైవేటు పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా అడ్మిషన్స్ ఇవ్వాలని, కార్పోరేట్ పాఠశాలల ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు ఉన్నారు.

## ఫర్టిలైజర్, పెట్రోల్ పంపులు
## తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ మెంబర్స్



**వడ్డేపల్లి, జూలై 23 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం హెడ్ క్వార్టర్‌లో బుధవారం మండల టాస్క్ ఫోర్స్ మెంబర్స్ మండల వ్యవసాయం అధికారిణి, ఎస్సై శాంతినగర్, ఆర్ఐ వడ్డేపల్లి గార్లు శాంతినగర్‌లోని ఫర్టిలైజర్ షాపులను, పెట్రోల్ బంక్‌లను అక్రమ యూరియా నిల్వల కొరకు తనిఖీలు చేయడం జరిగింది. ఎవరు కూడా యూరియాను అక్రమంగా నిల్వ చేయకూడదని ఎమ్మార్పీ ధరలకే విక్రాయించాలని తెలంగాణ రైతులకు మాత్రమే అమ్మాలని సూచించారు. లేని ఎడల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం

**ఆత్మకూర్ జూలై 23, ప్రభాతవార్త;** కేంద్రంలోని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా దేశానికి ప్రమాదకరంగా మారుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ వనపర్తి జిల్లా తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మావోయిస్టులను అంతం చేస్తామంటూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పగటి కలలు కంటుందని సూర్యచంద్రులు ఉన్నంతవరకు దేశంలో వామపక్ష భావజాలం కొనసాగుతుందని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉత్తీర్ మూలంగా శత్రు దేశమైన పాకిస్తాన్ పై యుద్ధాన్ని నిలిపివేయడం బిజెపి ప్రభుత్వ దివాలా కోరుతున్నాను నిదర్శనమని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. దేశంలోని కనిక సంపదను కార్పొరేట్ రంగాలకు దోచి పెట్టేందుకు



ఆత్మకూరులో ప్రజానాట్యమండలి కళాకారులతో
కలిసి భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు కార్యకర్తలు

బిజెపి ప్రభుత్వం గత కొంతకాలంగా కుయుక్తులు పండుతుందని ఈ విషయాన్ని ప్రజల చెంతకు చేర్చి దేశ సంపదను కాపాడే బాధ్యత వామపక్షాలు తీసుకుంటాయని ఆయన అన్నారు. దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఆర్ఎస్ఎస్ ఏజెండాతో బిజెపి పని చేయడం ఇప్పటికైనా మానుకోవాలని లేనిపక్షంలో బిజెపికి పుట్టకథలు లేకుండా పోతాయని ఆయన జోస్యం చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమవుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా ఎగురవేసేందుకు ప్రజలు కంకణ బద్ధులై పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలంగా ఆపరేషన్ కగారి పేరిట మావోయిస్టులను క్రూరంగా చంపుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పాసవికంగా చేస్తున్న ప్రయత్నాలను దేశంలోని ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందుగా పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం నుండి పాత కరెంటు ఆఫీస్, గాంధీ చౌరస్తాల మీదుగా వందలాదిమంది సిపిఐ కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబోని భారీ ప్రదర్శన నిర్వహించారు. సమావేశానికి సిపిఐ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరాములు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ శెట్టి, మోషె కళావతమ్మ, సురేష్, రాబర్ట్ లక్ష్మీనారాయణ శెట్టి, తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

● లింగంపేట వద్ద దుందుభి ప్రవాహాన్ని పరిశీలించిన ఎస్పీ డి.జానకి
● జడ్చర్లలో ట్రాఫిక్ జామ్ నివారణకు పలు సూచనలు


దుందుభి ప్రవహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జడ్చర్ల మండల పరిధిలోని లింగంపేట గ్రామం వద్ద దుందుభి వాగు వద్ద పరిస్థితిని జిల్లా ఎస్పీ డి.జానకి స్వయంగా పరిశీలించారు. ప్రజలు పొలాలకు వెళ్లే సమయంలో, అవసరాల నిమిత్తం వాగులు దాటే సందర్భాలలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలి. అవసరం లేకపోతే వాగులు దాటి వెళ్లకూడదు. పిల్లలు, వృద్ధులు, మహిళలు ఇలాంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలి. అధికార యంత్రాంగం పరిస్థితిని పర్యవేక్షిస్తోంది,"అని ఎస్పీ పేర్కొన్నారు. అంతరం జడ్చర్ల టౌన్‌లో నేషనల్ హైవే 167 పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, సిగ్నల్ గడ్డ దగ్గర జరుగుతున్న పనులను పరిశీలించి ట్రాఫిక్‌జామ్ కారణముపై ఆరాతీశారు. ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌ను సరైన మార్గాలపై దారిమళ్లించేలా చర్యలు తీసుకోవాలని తగిన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ ఇన్స్‌పెక్టర్ కమలాకర్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దుందుభి వాగుపై రాకపోకలు బంద్

-వాగులో కొట్టుకుపోయిన ట్రాక్టర్


వాగులో కొట్టుకొనిపోతున్న ట్రాక్టర్‌ను జేసీబీ సహాయంతో బయటకు తీస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 23 ప్రభాతవార్త:** వర్షాలకు నాగర్‌కర్నూల్ తాడూరు మండలం సిర్సవాడ శివారులో దుందుభి వాగు పొంగి పొర్లుతుంది. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పారుతుండడంతో పాటు దుందుభి వాగుజలకళను సంతరించుకుంది. కురుస్తున్న వర్షాలకు దుందుభి వాగుకు వరద పోటెత్తింది. దీంతో వరద నీరు జోరుగా పారుతుంది. సిర్సవాడ దుందుభి వాగు వరద నీరు రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయంగా మారింది. బుధవారం మాదారం నుంచి సిర్సవాడ గ్రామానికి వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకుపోతుండగా స్థానికులు వెంటనే జేసీబీ సహాయంతో బయటకు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఇది ఇలా ఉండగా గత సంవత్సరం వర్షాకాలంలో దుందుభి నది మధ్యలో 150 గొర్రెలు, ఇద్దరు గొర్రెల కాపర్లు చిక్కుకున్నారు. వారిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ రెస్క్యూ టీమ్ సహాయంతో వారిని కాపాడారు. మర్నాడు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి దుందుభి వాగును సందర్శించి త్వరలో బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. మార్చ్7వ తారీఖు 2025 బ్రిడ్జి నిర్మాణానికి రూ.20 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని పత్రికా ప్రకటన ఇచ్చారు. కానీ నేటి వరకు కూడా పనులు ప్రారంభం కాలేదని గ్రామస్తులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన బ్రిడ్జి నిర్మాణం కావడం లేదని గ్రామస్తులు వాపోయారు. ప్రస్తుతం వరద ఉధృతి పెరగడం వల్ల రాకపోకలు బంద్ అయ్యాయి. రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలు లేకుండా మారింది. ప్రతి ఏటా వరదలు వచ్చినప్పుడు వాగు పొంగడంతో రాకపోకలు బంద్ అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఇదే పరిస్థితి పునరావృతం అవుతూనే ఉందికానీ బ్రిడ్జిఏర్పాట్లుకు పాలకులు చర్యలుతీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం స్పందించి తక్షణమే బ్రిడ్జి కోరుతున్నారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చూడాలి : డీఈఓ


విద్యార్థినీలతో మాట్లాడుతున్న డీఈఓ రమేష్ కుమార్

**తెలకపల్లి, జూలై 23 ప్రభాతవార్త:** విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాడూరు మండలానికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలను వారు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక క్లాసులు తీసుకుని వారికి మంచి విద్యను అందించి జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో అందరూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రష్మీ, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శ్రీపురంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

**నర్వ, జూలై 23 ప్రభాతవార్త:** శ్రీపురం గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య తెలిపారు. నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా ఇన్చార్జి మంద నరసింహ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి నరసింహ మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ 23 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మార్పిఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికే నూతన కమిటీలను వేసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలు ఎన్నుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. సీపూరు గ్రామ కమిటీ అధ్యక్షులుగాజె.నరసింహ, ఉపాధ్యక్షులుగాఆంజనేయులు, అధికార ప్రతినిధిగాఎల్ శ్రీనివాసులుతో పాటు మరో 10 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కరువు

● బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొడిగెలి శ్రీనివాస్

**ధన్వాడ, జూలై 23 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కరువైందని బొడిగెలి శ్రీనివాస్ విమర్శించారు. నారాయణ పేట జిల్లా, ధన్వాడ మండలంలో కొండాపూర్ గ్రామంలో పని చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగి సాయి రెడ్డిపై కాంగ్రెస్‌నాయకుడి దాడిని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు కనీస రక్షణ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను అధికారం పేరుతో వేధించినా దాడులు చేసినా బీఎస్పీ ఊరుకోదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బీఎస్పీ అండగా ఉంటుందని తెలిపారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**బిజినేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:** మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన నక్క మైబుస్ (32) గ్రామ శివారులోని పత్తి రెడ్డి తిరుపతిరెడ్డి పొలంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి నక్కా అలివేలమ్మ ఫిర్యాదు మేరకు ఏడేళ్ల క్రితం శాకాపూర్ గ్రామానికి చెందిన అరుణతో వివాహం జరిగినట్లు తెలిపారు. 20 రోజుల క్రితం కోడలు చెల్లెలి వివాహానికి వెళ్లి తగువులాడి ఇంటికి వచ్చినట్లు తెలిపింది. మంగళవారం కోడలు ఇంటికి వెళుతున్నానని చెప్పి గ్రామ శివారులో శవమై కనిపించినట్లు పేర్కొంది. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఉచిత రవాణా మరో మైలురాయి

◆ ఆర్టీసీలో రూ.200 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు ◆ సంస్థ ,సిబ్బంది అధికారులకు అభినందనలు
◆ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, జూలై 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలందరికీ ఉచిత రవాణా సౌకర్యం మరో మైలురాయిని అధిగమించిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ సంబురాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం జరిగిందని, ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణాల సంబరాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, అధికారులు కార్మికులు సిబ్బంది ప్రయాణికులు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలాభివృద్ధికి కృషి

● రాష్ట్ర పాడిపరిశ్రమలు, క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి


నీటి నిల్వ ట్యాంకును ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

**చిన్న చింతకుంట, జూలై 23 ప్రభాతవార్త:** గిరిజన తండాల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల వృద్ధి, మత్స్య, క్రీడల యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఉంద్యాల తండాకు రెండు కోట్ల 70 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలో మౌలిక వసతుల కల్పనకుగాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుంటుందని నమ్మిన ప్రభుత్వం ఈ మీప్రభుత్వమన్నారు. శ్రీ కురుమన్న ఆశీస్సులతో రాష్ట్రం ప్రగతి బాట శ్రీకురుమూర్తిస్వామి ఆశీస్సులతో రాష్ట్ర అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిలు అన్నారు దేవస్థాన ప్రాంగణంలో రాజగోపురం ముందు రేకుల షెడ్డు, భక్తుల విడదీగాను రేకుల షెడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి గాను ముడా కింద రూ.74 లక్షలు మంజూరు కాగా దానికి సంబంధించిన పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని వారు తెలిపారు. జాతర మైదానంలో మిషన్ భగీరథ కింద రూ.34 లక్షలతో చేపట్టిన 200 కేఎల్ నీటినిల్వ ట్యాంకును వారు ప్రారంభించారు. అంతకుముందు ఆలయ అర్చకులు రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరి ఎమ్మెల్యే జిఎంఆర్ లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవరకద్ర, మదనాపురం, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌లు కథలప్ప, ప్రశాంత్, రహమతుల్లా, విండో చైర్మన్‌లు సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి నాయకులుపార్టీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి భాస్కర్‌రెడ్డి, వట్టెంశివకుమార్, ఎస్.వెంకటేష్, రంజిత్‌రెడ్డి, దామోదర్, ప్రదీప్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఏ.మధుసూదన్‌రెడ్డి, గంజి బాలరాజ్, పాలక మండలిసభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఉపవైద్యాధికారి

**బిజినేపల్లి, జూలై 23 ప్రభాతవార్త:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డా. ఎం.వెంకట్ దాస్ సూచించారు. మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డా. ఎం.వెంకటదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఔట్ పేషెంట్ విభాగంలో అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. మందుల నిల్వలను రికార్డులను పరిశీలించారు. వర్షాల కారణంగా వ్యాధులు తీవ్రత, ప్రబలుతున్నటువంటి రోగాలపై జాగ్రత్త వహించాలని, తగిన చర్యలు క్షేత్రస్థాయిలోతీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇంటింటా క్షేత్రస్థాయి సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని, దోమలు పెరుగుతున్నటువంటి ఆవాస కేంద్రాలను తొలగించాలని, ఇతర శాఖల సహాయ సహకారాలతో కార్యాచరణాలను రూపొందించుకొని అమలు పరచాలని అన్నారు. ముఖ్యంగాగర్భవతులలో ప్రమాదకర సాంకేతాలు కలిగినటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించి, వారిని తగు ఆరోగ్య చర్యలు తీసుకొని అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలలో జరిగేటట్లుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. ఎం.శివకుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి పి.రమేష్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ కే.గంగ, అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ వంద పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అమీర్


ప్రారంభమైన ఓపి సేవలు

**మానవపాడు, జూలై23 ప్రభాతవార్త:** అలంపూర్ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి వంద పడకల ఆసుపత్రిలోవైద్య సేవలు బుధవారం ప్రారంభం అయ్యాయి. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని రెండేళ్ల క్రితం నిర్మించిన వంద పడకల హాస్పిటల్ వైద్య సేవలను వైద్య బృందం ప్రారంభించింది. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా కేవలం పేషెంట్ ఓపితోనే హాస్పిటల్ ను ప్రారంభించారు. ఏడుగురు డాక్టర్లు, 15 మంది సిబ్బందితో మొదలైన సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సివిల్ సర్జన్ డా.ప్రవీణ్ సూచించారు. మరి కొంత అవసరమైన సామాగ్రితో పాటు వైద్యుల నియామకం జరగాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతానికి సాధారణ ఓపి సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయని చెప్పారు. మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మాట్లాడుతూ అలంపూర్ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి 100 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. ఎలాంటి అత్యవసర సేవలు ఉన్న కర్నూల్ లేదా హైదరాబాద్ పట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఈరోజు వైద్య సేవలు ప్రారంభం కావడంతో అలంపూర్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని అన్నారు. అనంతరం హాస్పటల్ ముందు బాణసంచా కాల్చినాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్తలు జగన్ మోహన్ నాయుడు జయన్న, అడ్డాకుల రాము, గోపాల్ రామాచారి, బైరాపురం రమణ, శ్రీకాంత్, మద్దిలేటి, నర్సన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలోనే అభివృద్ధి వైపు గ్రామాలు

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజస్తున్న ఎమ్మెల్యే

**గండీడ్ జూలై 23, ప్రభాతవార్త;** గండీడు మండలంలోనీ పలు గ్రామాల్లో బుధవారం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గండీడ్ మండలం రుసుంపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆధునిక సాంకేతికతను పరిచయం చేస్తూ ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను, ఆసిరెడ్డిపల్లి గ్రామంలో 8లక్షలతో నిర్మించిన సిసి రోడును, కొమిరెడ్డిపల్లి గ్రామంలో 10 లక్షల తో నిర్మించిన సిసి రోడును, అంచనపల్లిలో 26 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, నిర్మించిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అటవీ శాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మొక్కలునాటారు. నూతన రేషన్ కార్డులనుఅర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు కూడా ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లను 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఇప్పటికే వేయడం జరిగిందనీ, ప్రతి గ్రామంలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, నియోజకవర్గంలో నిర్మాణ దశలో ఉన్నాయని, రాబోయే రెండు నెలలో మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాయగిరి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులుఅనంత లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాములు, కాంగ్రెస్ మండల నాయకులు వెంకన్నగౌడ్, ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పోరాట ఫలితమే హాస్పిటల్ ప్రారంభోత్సవానికి శ్రీకారం

**మానవపాడు, జూలై23 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి ఎలాంటి వైద్య సేవలకు నోచుకోలేదని ఈ విషయంపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఎదుట పలు ఆందోళనలు చేపట్టినట్లు, అంతేకాక హాస్పటల్ అంశంపై గత జూన్ నెలలో రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి అధికారులపై ఒత్తిడి తెచ్చామని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగానే నేడు వంద పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులోకి రావడానికి బిజెపి పార్టీ ప్రధాన భూమిక పోషించిందని బుధవారం తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

◆ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**బిజినపల్లి జూలై 23 ప్రభాతవార్త:** కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహిస్తున్నారని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జిల్లా ఎస్పీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్, సోషల్ మీడియాకుబానిసలుగా మారొద్దని సూచించారు. గురుకుల పాఠశాల విద్యార్థులుపదోతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడిచదివి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, గ్రామాలకు మంచి గుర్తింపుతీసుకురావాలన్నారు. ఎస్పీ వెంటఎస్సై కె.శ్రీనివాస్, గురుకుల పాఠశాల సిబ్బంది పద్మ, రాజ్యలక్ష్మి, తిరుపతయ్య, భాస్కర్, రాజేశ్వరి, రాజేంద్రప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 250 గ్రాముల గంజాయి పట్టివేత



**బాలానగర్, జూలై 23 ప్రభాతవార్త :** గంజాయి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరు కూడా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించేందుకు వీరు లేదని జడ్చర్ల ఎక్సైజ్ ఎస్సైనాగరాజు హెచ్చరించారు. బుధవారం ఈ మేరకు జడ్చర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బాలానగర్ మండలం మోతీఘనపూర్ గ్రామంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయసమాచారం మేరకు జడ్చర్ల ఎక్సైజ్ ఎస్ఐనాగరాజు, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న దినేష్ సింగ్ తండ్రి బర్మా అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతడి నుండి 250 గ్రాముల గంజాయి, ఒక సెల్‌ఫోన్‌స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. మోతిఘన పూర్ గ్రామ పరిధిలోని విగార్డ్ కంపెనీలో పనిచేస్తున్న దినేష్ సింగ్ అదే గ్రామంలో కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నాడని, గత పది రోజుల క్రితం బీహార్ వెళ్ళి అక్కడ రూ.2 వేలకు 1 కేజి గంజాయి తీసుకొని వచ్చి గ్రామంలో కంపెనీలో పని చేసే సహోద్యోగులకు 5గ్రాముల గంజాయిని రూ.300లకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ధన్వాడ, జూలై 23 ప్రభాతవార్త:** ధన్వాడలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ డా. మెర్సీ వసంత బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఉన్నత విద్య సంచాలకుల ఆదేశానుసారం ఈ క్రింద తెలిపిన అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఆంగ్లము 1, తెలుగు1, అర్థశాస్త్రం1, చరిత్ర1, రాజనీతి శాస్త్రం1, వాణిజ్య శాస్త్రం2, కంప్యూటర్ సైన్స్ 1, వృక్షశాస్త్రం 1, రసాయన శాస్త్రం1, జంతు శాస్త్రం1, గణిత శాస్త్రం1, భౌతిక శాస్త్రం1 పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఈ నెల 26 తేదీ సాయంత్రం నాలుగు గంటలలోపు నేరుగాధన్వాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను అందజేయాలని వారు కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ క్రింద తెలిపిన అర్హతలు ఉండాలని అన్నారు. అర్హతలు 1) పీజీలో 55%ఉండవలెను. ఎస్సీ ఎస్టీలకు పీజీలో 50% ఉండవలెను. 2) నెట్/స్లెట్/పీహెచ్డీ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. 3) డిగ్రీ కళాశాలల పరిధిలో పనిచేసినటువంటి వారు ఉంటే సర్వీస్ సర్టిఫికెట్ దరఖాస్తు తో పాటు జత పరిస్తే వారికి కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## 27న లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష

**నారాయణపేట ప్రతినిధి, జూలై23 ప్రభాతవార్త:** లైసెన్స్ సర్వేయర్లుకు పరీక్ష ఈ నెల27 ఆదివారం రోజు నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆధారాలతో లాగిన్ అవ్వడం ద్వారా అధికారిక పోర్టల్ నుండి హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సలహా ఇచ్చారు. పరీక్షా కేంద్రానికి చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడితో పాటు హాల్ టికెట్ యొక్క ముద్రిత కాపీని తప్పకుండా తీసుకెళ్లండి. ఏవైనా ప్రశ్నలు లేదా సహాయం కోసం, మీరు హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చు లేదా అధికారిక వెబ్‌సైట్‌ను హెచ్‌టిటిపిఎస్// సిసిఎల్‌ఏ. తెలంగాణ. జిఓవి. ఇన్ చేసుకోవాలన్నారు.

## ఐ.టి.ఐ. కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు

**నారాయణపేట ప్రతినిధి, జూలై23 ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోనుటకు రెండవ విడత నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రభుత్వ బాలికల ఐ.టి.ఐ జిల్లా కన్వీనర్ ఎస్ గోపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఐటిఐలలోని కోర్సులకు ఆగస్టు 1 తేదీ నాటికి 14 సంవత్సరాలు నిండి10వ తరగతి/ 8వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ దరఖాస్తుకు అర్హులు అన్నారు. హెచ్‌టిటిపి// ఐటిఐ. తెలంగాణ.జిఓ వి.ఇన్ వెబ్ సైట్లో రూ. 100లు చెల్లించి ఆన్లైన్ ద్వారా ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారికి కావలసిన ట్రేడ్లు మెదటి, రెండవ, మూడవ, ఇలా వారికి నచ్చినన్ని ట్రేడ్లను (ఆప్షన్లు) ఎంపిక చేసుకోవచ్చన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**దామరగిద్ద, జూలై23 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగినఅభ్యర్థుల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.స్వాతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దామరగిద్ద కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో నర్సింగ్ బోధించేందుకు బీఈడీ సంబంధిత సబ్జెక్టులలో పీజి అర్హత కలిగి ఉండి జిల్లా స్థానికత కలిగి ఉన్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ పాఠశాల దామరగిద్దలో జులై 24 నుండి జూలై 26వరకు అందించాలని కోరారు.

**మద్దూర్, జూలై 23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక ఉపాధ్యాయుల దరఖాస్తుల కోసం ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్‌బి.కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు కావాల్సిన అర్హతలు పీజీలు 55% మార్కులు ఉండాలి. నెట్ స్లెట్ పిహెచ్‌డి కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. పోస్టులుఖాలి ఉన్నాయి. తెలుగు ఒకటి, ఆంగ్లము ఒకటి, అర్థశాస్త్రము ఒకటి, రాజనీతి శాస్త్రముఒకటి, వాణిజ్య శాస్త్రము ఒకటి, కంప్యూటర్ సైన్స్ ఒకటి, వృక్ష శాస్త్రం ఒకటి, రసాయన శాస్త్రం ఒకటి, జంతు శాస్త్రం ఒకటి, ఈ పోస్టులకు ఈనెల 26వ తేదీలోపు నేరుగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఔట్ శోర్సింగ్ పద్ధతిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ఉద్యోగాలు

**నారాయణపేట ప్రతినిధి, జూలై23 ప్రభాతవార్త:** జిల్లానందు ఔట్ శోర్సింగ్ పద్ధతిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ.ఈ.ఒ) 13 పోస్టులు, బి.ఎస్సీ(ఏజీ) (05 పోస్టులు), బిసి బి1, ఎస్టీ (జి)1, ఓసి(జి)1, ఎస్సీ (జిగ్రూప్ ) 1, ఓపెన్ జనరల్ (ఇడబ్ల్యుఎస్) 1, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ (1 పోస్టులు) బిసిఏ 1, డిప్లొమా ఇన్ అగ్రికల్చర్. (07 పోస్టులు) ఎస్‌టి (డబ్ల్యూ) 1, ఓసి (డబ్ల్యూ)1, బిసి- బి1, ఓపెన్ జెన్ 1, ఓపెన్ వీది (ఎక్స్‌సర్వీస్‌మెన్) 1, ఓసి (డబ్ల్యూ) 1, బిసిడి1. జీతము 22750/ విద్యార్హతలు గ్రాడ్యుయేట్ ఇన్ అగ్రికల్చర్/ డిప్లమాఇన్ అగ్రికల్చర్/డిప్లమా ఇన్‌అగ్రిఇంజనీరింగ్ నేటికి 34 సంవత్సరములలోపు వయసు ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులకు 5సంవత్సరములు, ఎక్స్‌సర్వీస్ మెన్‌కు3 సంవత్సర వికలాంగులకు 10సంవత్సరములు వయోపరిమితి సడలింపులతో పై నియామకము రోస్టర్ పద్ధతి, మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడునని తెలిపారు. స్థానిక అభ్యర్థులై ఉండాలి. ఈనెల 30 లోగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు

## మాదాసి కుర్వ మక్తల్ నియోజవర్గం అధ్యక్షుడిగా కుర్వ అంజప్ప

**ఉట్కూర్, జూలై 23 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండలంపరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన కుర్వ, అంజప్ప. మక్తల్ నియోజవర్గ మాదాసి కుర్వ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భముగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పశుసంవర్ధక మత్స్యకారులు క్రీడాకారులు యువజనులు మంత్రి డా.వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన మాదాసి కురువ సంగం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విఘ్నేశ్వర్ రెడ్డి, కుర్వ ఆశప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వ్యవసాయ మరియు రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు

**దామరగిద్ద, జూలై 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గౌరవ జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు బుధవారందామరగిద్ద మండలంలో ప్రత్యేక తనిఖీ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో గౌరవ జిల్లాకలెక్టర్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ పోలీస్ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సింది దిగా ఆదేశించిన నేపథ్యంలోబుధవారం దామరగిద్ద పరిధిలోగల పెట్రోల్‌బంక్‌ను, ఫర్టిలైజర్‌షాప్‌లను సందర్శించడం జరిగింది. ఈ సంఘటనలో ఎలాంటి వ్యవసాయసంబంధ యూరియా వ్యవసాయేతర పనులకు వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది. రైతులకు ఫర్టిలైజర్ సరిపడాఅందుబాటులోఉంది, ఎరువులు కొన్న అందరికి బిల్లు తప్పకుండా అందించాలని ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ఈ తనిఖీల్లో తాహసిల్దార్ తిరుపతయ్య, మండల వ్యవసాయఅధికారి మనించందర్, ఎస్సై రాజు పాల్గొన్నారు.

